క్లుప్తంగా

11, 12 తేదీల్లో ధర్నా

పెన్‌పహాడ్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11, 12 తేదీల్లో ఎంఈఓ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ కార్మికులను కోరారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న హెడ్‌కానిస్టేబుల్ అరవింద్

నూతనకల్ : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ దాచేపల్లి అరవింద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ నంబర్లను ఎత్తరాదని, పరిచయం లేని వ్యక్తులకు ఆధార్, బ్యాంక్, మొబైల్ నంబర్లు ఇవ్వరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

త్రిభాషా పద నిఘంటువులు అందజేత


పుస్తకాలు అందజేస్తున్న హకీమ్

తిరుమలగిరి : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి రూ.1200 విలువ గల త్రిభాషా పద డిక్షనరీలను హిందీ ఉపాధ్యాయుడు ఎంఏ.హకీమ్ సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.అశోక్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ పుస్తకాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శీలం శ్రీకాంత్



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శీలం శ్రీకాంత్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్‌లు శ్రీకాంత్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు శీలం నర్సయ్య, ఆకుల సుధాకర్, సాగర్, గంట జయంత్, యాదగిరి, అయోధ్య, సందీప్, మణికుమార్, వెంకట్, రవీందర్ పాల్గొన్నారు.

సీఐకి సన్మానం

తుంగతుర్తి : తుంగతుర్తి సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బ్రహ్మమురారిని సోమవారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు, పులుసు యాదగిరి, వెంకటేశ్వర్లు, వెంకన్న, వెంకటనారాయణ, తునికి సాయిలు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

జీజేఆర్ కప్ క్రీడలు


ముగ్గులను పరిశీలిస్తున్న పావని, తదితరులు

సూర్యాపేట : జీజేఆర్ కప్ సూర్యాపేట నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాలు యువతలో స్ఫూర్తిని నింపుతున్నాయని 45వ వార్డు కౌన్సిలర్ పావని కృపాకర్ అన్నారు. జీజేఆర్ కప్ పట్టణ స్థాయి క్రీడోత్సవాల్లో భాగంగా సోమవారం 45వ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, మాజీ కౌన్సిలర్ సయ్యద్ సలీం, నాయకులు రాచకొండ శ్రీనివాస్, రంగు దిలీప్ కుమార్, రఫీ, తేరటుపల్లి సతీష్, బజ్జూరు శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, లతీఫ్, చారి, విజయ పాల్గొన్నారు.

బ్యాగుల పంపిణీ

అనంతగిరి : గొండ్రియాల, శాంతినగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు సోమవారం బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, బుర్రా రాఘవరెడ్డి, నర్సింహారెడ్డి, గోవిందరెడ్డి, బస్విరెడ్డి, ప్రమోద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు నిధులు.. తొలగిన వెతలు

- డీడీఎన్ స్కీంతో చిన్న చిన్న దేవాలయాలకూ మహర్దశ
- నియోజకవర్గానికి కొత్తగా 11 డీడీఎన్‌లు
- ధూప దీప నైవేద్యం పథకం కింద అర్చకులకు వేతనాలు, ఆలయాల నిర్వహణకు ఖర్చులు


అర్చకుడికి డీడీఎన్ నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్(ఫైల్)

అర్వపల్లి : నిత్య ధూప దీప నైవేద్య పథకానికి నియోజకవర్గంలో మరో 11 ఆలయాలు ఎంపికయ్యాయి. అయితే భక్తులు, ప్రజల విరాళాలతో నడిచే ఆలయాలను డీడీఎన్‌గా మార్చారు. ఈ ఆలయాలు ఇక నుంచి దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లనున్నాయి. దీంతో ధూప దీప నైవేద్య పథకం కింద ఒక్కో ఆలయానికి నెలకు రూ.6 వేల చొప్పున ప్రభుత్వం నుంచి రానున్నాయి. ఇందులో అర్చకుని వేతనం కింద రూ.4వేలు, ఆలయంలో నిత్యం ధూప దీప నైవేద్యానికి రూ2వేలు ఖర్చు చేయనున్నారు. అయితే డీడీఎన్ పథకం కింద నెలకు చెల్లించే రూ. 6 వేలను రూ.10 వేలకు పెంచుతూ ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఈ పెంపు అమలులోకి రావాల్సి ఉంది.

డీడీఎన్ స్కీంకు వైఎస్సార్ శ్రీకారం..

పురాతన దేవాలయాలు, తక్కువ ఆదాయం ఉన్న ఆలయాల్లో నిత్య పూజలు జరగాలని అప్పటి ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి డీడీఎన్ పథకానికి శ్రీకారం చుట్టారు. కాగా మొదట్లో ఈ పథకం కింద నెలకు రూ.2,500 చెల్లించే వారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ సీఎం అయ్యాక రూ.6 వేలకు పెంచారు. అయితే కొత్తగా నియోజక వర్గానికి డీడీఎన్‌గా మారిన ఆలయాల్లో జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు సీతారామాంజనేయస్వామి దేవాలయం, జాజిరెడ్డిగూడెంలోని పార్వతి రామలింగేశ్వరస్వామి దేవాలయం, మద్దిరాల మండల కేంద్రంలోని సీతారామాంజనేయస్వామి దేవాలయం, నూతనకల్ మండలంలోని మిర్యాల భక్తాంజనేయస్వామి దేవాలయం, పెదనెమిలలోని ఉమానాగలింగేశ్వరస్వామి దేవాలయం, అలుగునూరులోని అభయాంజనేయస్వామి దేవాలయం, నాగారం మండలం పస్తాలలోని సీతారామాంజనేయస్వామి దేవాలయం, నాగారం బంగ్లా ఆవాసం విజయనగర్‌కాలనిలోని ఆంజనేయస్వామి దేవాలయం, తిరుమలగిరిలోని మహాగణపతి దేవాలయం, ఇదే మండలంలోని జలాల్‌పురం గ్రామ మల్లిఖార్జునస్వామి దేవాలయం, అడ్డగూడూరు మండలంలోని డి.రేపాక గ్రామ మహాలింగేశ్వరస్వామి దేవాలయాలు ఉన్నాయి. కాగా మరికొన్ని ఆలయాల డీడీఎన్ కోసం ప్రతిపాదనలు వెళ్లాయి. అవి మరో విడతలో మంజూరు కానున్నాయి. కాగా డీడీఎన్‌లుగా మారిన ఆలయాలకు ఇటీవల అర్వపల్లిలోని దేవాలయంలో జరిగిన ఆధ్యాత్మిక వేడుకల్లో ఆయా ఆలయాల కమిటీలకు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ డీడీఎన్ నియామక పత్రాలను అందజేశారు.

భక్తుల విరాళాలతో నడిపించాం



కోడూరులోని పురాతనమైన సీతారామాంజనేయస్వామి ఆలయంను ఇప్పటివరకు భక్తులు, గ్రామస్తుల విరాళాలతో నడిపిస్తున్నాం. డీడీఎన్ పథకంలో ఎంపిక కావడంతో ధూప దీప నైవేద్యానికి ఇక ఇబ్బందులు ఉండవు.

– సోమనాథం, సీతారామాంజనేయస్వామి ఆలయం చైర్మన్, కోడూరు

సంతోషంగా ఉంది



పురాతన, తక్కువ ఆదాయం ఉన్న ఆలయాలకు డీడీఎన్ అమలు చేయడంతో సంతోషంగా ఉంది. అర్చకులకు వేతనాలతో పాటు ధూప దీప నైవేద్య ఖర్చుల కోసం ప్రభుత్వం సాయమందించడం బాగుంది. దీంతో చిన్న ఆలయాల్లో కూడా నిత్య పూజలు జరుగనున్నాయి.

– విశ్వనాథం, అర్చకుడు

11 ఆలయాలు ఎంపిక



నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం, తిరుమలగిరి, మద్దిరాల, నూతనకల్, అడ్డగూడూరు, నాగారం మండలాల్లో 11 ఆలయాలు డీడీఎన్‌లుగా మారాయి. ఈ పథకం ద్వారా ఈ ఆలయాలకు నెలకు రూ. 6 వేల చొప్పున రానున్నాయి.

– వై.శ్రీనివాస్‌రెడ్డి, ఈఓ. దేవాదాయ శాఖ

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

దురాజ్‌పల్లి : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు చేపట్టే పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ విద్యా రంగాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ప్రైవేట్‌లో ఫీజుల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ సమావేశంలో నాయకులు వినయ్, నాగరాజు, సాయి, శ్రీకాంత్, దినేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న నిర్వహిస్తున్న పాఠశాలలు, కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు ఉప్పుల మనోహర్, వినయ్, నాగరాజు, సాయి, తరుణ్, చంద్రశేఖర్, భరత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆడ పిల్లలపై వివక్ష చూపడం సరికాదు


మాట్లాడుతున్న వైద్యాధికారి మల్లెల వందన

తిరుమలగిరి : బాలికల పట్ల వివక్ష సరికాదని, సమాజంలో అబ్బాయిలు, అమ్మాయిలు అంతా సమానమేనని వైద్యాధికారి మల్లెల వందన అన్నారు. సోమవారం మార్పు సొసైటీ ఆధ్వర్యంలో కస్తూరి ఫౌండేషన్, దళిత ఉమెన్ కలెక్టివ్ సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లింగ వివక్ష, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. చిన్న వయస్సులో బాలికలకు పెళ్లిల్లు చేయరాదని, బాలికలు ఆరోగ్య సూత్రాలు అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్‌కుమార్, సీహెచ్ఓ బిచ్చునాయక్, స్వరూపకుమారి, ఉపాధ్యాయులు విప్లవకుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం అందజేత


తిరుమలగిరి : హైదరాబాద్‌లో డబ్బులు అందజేస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


పసునూర్‌లో మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న ఎంపీ కోమటిరెడ్డి

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం ఖోక్యా నాయక్ తండాకు చెందిన గుగులోతు మధుమతి అనే విద్యార్థినికి చదువు కోసం భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం హైదరాబాద్‌లో రూ.80 వేల ఆర్థికసాయం అందజేశారు. గుగులోతు మధుమతి కామినేని పారా మెడికల్ కళాశాలలో బీఎస్సీ 3వ సంవత్సరం చదువుతుంది. ఫీజు విషయంలో విద్యార్థిని ఇబ్బంది పడుతుండటంతో చదువు కోసం రూ.70 వేలు, ఖర్చుల కోసం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువు విషయంలో ప్రతి ఒక్కరికి ఆర్థికసాయం అందజేస్తానని తెలిపారు.

మృతుడి కుటుంబానికి చేయూత...

నాగారం : మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన గీతకార్మికుడు చిత్తలూరి వెంకన్న ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి, మృతదేహంపై పూమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కటుంబ సభ్యులను ఓదార్చి రూ.50,000 ఆర్థికసాయం అందజేశారు. అలాగే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నరాల సోమనర్సయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు వడ్డెపల్లి రవి, ఇటికాల చిరంజీవి, ఆకుల బుచ్చిబాబు, దోనకొండ రమేష్, ఎంపీటీసీ ఏగూరి మంజుల, పసుపులేటి వెంకట్‌రెడ్డి, బిక్కి శ్రీనివాస్, కొంపెల్లి శ్రీనివాస్, పండి శ్రీను, మామిడి సోమయ్య, చిత్తలూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


నాగారం : ఆర్థికసాయం చేస్తున్న భాస్కర్

10వేల ఆర్థికసాయం

నాగారం : మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈదుల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు భాషపంగు భాస్కర్ నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ వడ్డే మహేష్, పత్తేపురం విజయ్, బుక్కరాజు తిరుపతి, వడ్డే యాదగిరి, శ్రీను, ఈదుల యాదగిరి, ఈదుల రమేష్‌చంద్ర, లింగంపల్లి విజయ్, ఆంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప రథయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

సూర్యాపేటటౌన్ : ఈ నెల 18న సూర్యాపేటలో జరగనున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్రను విజయవంతం చేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్‌కుమార్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో సంకల్ప రథ యాత్ర పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగుల భవిష్యత్ రీత్యా ప్రభుత్వం పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుయ్యాని ప్రసాద్, శ్రీధర్‌నాయుడు, శ్రీనివాసాచారి, మదన్‌మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల వినూత్న నిరసన


పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

దురాజ్‌పల్లి : పట్టణంలోని 16వ వార్డులో ముత్యాలమ్మ గుడికి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకానికి శాలువా కప్పి పాలాభిషేకం చేస్తూ స్థానిక బీజేపీ నాయకులు వినూత్న నిరసన వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ సలిగంటి సరిత వీరేందర్ మాట్లాడారు. 2017లో మంత్రి జగదీష్‌రెడ్డి ముత్యాలమ్మ గుడి రోడ్డుకు శంకుస్థాపన చేశారని, కానీ నేటికీ రోడ్డు పనులు ప్రారంభించలేదని అన్నారు. ఇప్పటికైనా పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు ఏకస్వామి, బుల్లెమ్మ, వసంత, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలి

దురాజ్‌పల్లి : రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 24న సూర్యాపేటలో సీఎం కేసీఆర్ పలు ప్రారంభోత్సవాలు చేయనున్న నేపథ్యంలో కేసారం, కుసుమవారి గూడెంలో నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇళ్లను అర్హులైన పేదలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, యువజన సమైక్య నాయకులు ఐతగాని కామేష్, పున్నయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రెండు పాఠశాలలు మూసివేత

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి పిల్లలు రాని కొత్తగూడెం, కుమ్మరిగూడెం ప్రాథమిక పాఠశాలలను తాత్కాలికంగా మూసివేశారు. అలాగే మండలంలో 24 ప్రాథమిక, 2ప్రాథమికోన్నత, 6 జెడ్పీహెచ్ఎస్‌లు ఉన్నాయి. వీటిలో పడమటితండా, వీర్యానాయక్‌తండా, గన్నెనాయక్‌తండా, వేల్పుచెర్ల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటం, ఉపాధ్యాయులు ఎక్కువగా ఉండటంతో ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు బి.వేమారెడ్డి, కె.మురళీకృష్ణ, కె.లింగయ్య, పి.రాములు, డి.భవాని, ప్రశాంతిలను కాసర్లపహాడ్, పర్సాయపల్లి, తిమ్మాపురం పాఠశాలలకు తాత్కాలికంగా సర్దుబాటు చేసినట్లు ఎంఈఓ బాలునాయక్ తెలిపారు.

5వ రోజూ కొనసాగిన జీపీ కార్మికుల సమ్మె


తిరుమలగిరిలో సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు


ఆత్మకూరులో సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

తిరుమలగిరి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 5వ రోజు తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బక్కయ్య, నాగయ్య, రాజు, నాగన్న, గౌరయ్య, సైదులు, రమేష్, శోభ, శ్రీను, యాకయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ పక్షాన ఈ సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాల్లో వెట్టి చాకిరి చేస్తున్నారని తెలిపారు. మల్టీపర్పస్ వర్కర్ల పేరుతో అధిక గంటలు పనులు చేయిస్తున్నారని, వీరికి మున్సిపల్ కార్మికుల మాదిరిగా వేతనాలు, పనివిధానం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి యాతాకుల వెంకన్న, సైదులు, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య కోరారు. సోమవారం అర్వపల్లిలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన 5వరోజు సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, సామ నర్సిరెడ్డి, వీరబోయిన రమేష్, కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్, చెరుకు శంకర్, యాకూబ్, ప్రవీణ్, బాషమియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి..

చివ్వెంల : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపడుతున్న పంచాయితీ కార్మికుల సమ్మె సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్, ఈదయ్య, వెంకులు, గోపాల్, జాని, సైదులు, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు రూ. 20వేలకు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ వర్కర్లు చేపట్టిన ఐదో రోజు సమ్మెలో భాగంగా వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఐదు రోజులుగా కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు. 60జీఓ నంబర్ ప్రకారం సఫాయి కార్మికులకు రూ. 15600లు, కారోబార్, బిల్లు కలెక్టర్, ట్రాక్టర్ డ్రైవర్లకు రూ.19,500లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు కునుకుంట్ల సైదులు, మున్నా అశోక్, నకిరేకంటి శంభయ్య, నెల్లుట్ల కృష్ణ, గడ్డం వెంకన్న, సందీప్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయి

పెన్‌పహాడ్ : గ్రామ పంచాయతీ కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయని సీఐటీయూ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. పంచాయతీ కార్మికుల వేతనాలను పెంచడంతో పాటు వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, రణపంగ వెంకన్న, నర్సయ్య, ఎల్లమ్మ, సత్తెమ్మ, మట్టయ్య, రమణయ్య, దూదియా తదితరులు పాల్గొన్నారు.


అర్వపల్లిలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య


చివ్వెంల : సమ్మెలో పాల్గొన్న పంచాయతీ సిబ్బంది


నూతనకల్ : వంటావార్పులో పాల్గొని సమ్మె చేస్తున్న కార్మికులు

ప్రభుత్వ పథకాలపై అవగాహన


ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

తుంగతుర్తి : మండల పరిధిలోని గుట్టకింది తండాలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్, సభ్యులు గంట భిక్షపతి, మాగి శంకర్, వేముల శ్రవణ్, ఈర్ల సాయి పాల్గొన్నారు.

అర్వపల్లి : తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. సోమవారం మండల పరిధిలోని తిమ్మాపురం క్రాస్‌రోడ్, జ్యోతులనగర్, తిమ్మాపురంలలో సీజనల్ వ్యాధులు, హరితహారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సాంస్కృతి సారథి ఆధ్వర్యంలో ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవులపల్లి నవీన్‌రెడ్డి, కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కందమళ్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, మల్లెపాక ప్రియాంక, పాల్గొన్నారు.

హరితహారం మొక్కల పంపిణీ


మొక్కలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ అనిత

పెన్‌పహాడ్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. సోమవారం అనంతారం గ్రామంలో హరితహారం మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, కట్ల నాగార్జున, చిట్టెపు నారాయణరెడ్డి, పాదిల నాగార్జున, దంతాల వెంకన్న, పంచాయతీ కార్యదర్శి రాజేష్, మల్లారెడ్డి, మచ్చ శ్రీను, మండాది శ్రీనివాస్, లింగయ్య, మామిడి చిన్ని పాల్గొన్నారు.

పారిశుద్ధ్య వారోత్సవాల ర్యాలీ

ఆత్మకూర్ (ఎస్) : పారిశుద్ధ్య వారోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని ముక్కుడుదేవులపల్లి గ్రామంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇరుగు మనీషా మాట్లాడారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సల్వాది నిర్మల, అనిత, మధు ఉన్నారు.


ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు

బీఆర్‌ఎస్‌లో మాదిగలకు అన్యాయం

తుంగతుర్తి : బీఆర్‌ఎస్ పార్టీలో మాదిగలకు అన్యాయం జరుగుతుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు అన్నారు. ఈ నెల 14న జరిగే ఆత్మీయ సమ్మేళన సభ పోస్టర్లను సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో నాటి నుంచి నేటి వరకు అంకిత భావంతో పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. కానీ సీఎం కేసీఆర్ తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా అగౌరవపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 14న జరిగే ఆత్మీయ సమ్మేళనానికి మందకృష్ణ మాదిగ, జాజుల శ్రీనివాస్‌గౌడ్, తీన్మార్ మల్లన్న, తాడోజు వాణిశ్రీకాంత్ రాజ్‌లు హాజరవుతారని తెలిపారు. ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆయన తోపాటు నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, సర్గం మల్లయ్య, శ్రీనివాస్, సత్యం, నాయకులు తదితరులు ఉన్నారు.

తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

భానుపురి : సూర్యాపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అడక్ కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు వస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని తిమ్మాపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ ఈదునూరి సంతోష్ ముదిరాజ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మత్స్య శాఖ కార్యాలయంలో జరిగిన సొసైటీ చైర్మన్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కందగట్ల పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ కోలా కరుణాకర్, మామిడి విజయ్, వెలుగు అంజయ్య, తరాజుల సైదులు, చెక్కల నాగరాజు, జానయ్య పిట్టల, సీతారాం, వెంకటేశ్వర్లు, సోమయ్య, యాదయ్య, రాము, సత్తయ్య, పెద్ది శ్రీను, పుల్లయ్య, శీను, లింగయ్య, సోమయ్య పాల్గొన్నారు.